RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 285 శనివారం, నవంబర్ 07, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

మరో ఐదు పట్టణాలకు ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్, నవంబరు 6 : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో ఐదు ప్రధాన పట్టణాలకు ఇందిరమ్మ ఇళ్లు – టవర్స్ పథకాన్ని విస్తరించింది. నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టనుంది. ఈ మేరకు జీవో ఆర్టీ నంబర్ – 579ను ప్రభుత్వం జారీ చేసింది. ఐదు పట్టణాల్లో మొత్తం 2,400 ఫ్లాట్ల నిర్మాణానికి రాష్ట్ర సర్కార్ అనుమతి ఇచ్చింది.ఒక్కో ప్రాంతంలో 480 ఫ్లాట్ల చొప్పున ఇళ్లను రాష్ట్ర సర్కార్ నిర్మించనుంది. విధానంలో అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపట్టనుంది. ఒక్కో ఫ్లాట్ నిర్మాణ వ్యయానికి రూ. 8.50 లక్షలు కేటాయించనుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.204 కోట్లుగా అంచనా వేసింది. అర్హులైన జుఔా, ౫×+ కుటుంబాలకు ఒక్కో యూనిట్‌పై రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. లబ్ధిదారుల వాటాగా గరిష్ఠంగా రూ.3.50 లక్షలను చెల్లించనుంది. దరఖాస్తుల అర్హత, పరిశీలన, లాటరీ



విధానంపై హౌసింగ్ బోర్డుకు బాధ్యతలు అప్పగించింది. ఆయా స్థలాల గుర్తింపు, కేటాయింపులో జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులకు తెలంగాణ సర్కార్ బాధ్యతలు అప్పగించింది.

కాళేశ్వరం కూలినా ఎస్సారెస్పీ ద్వారా

నీళ్లందించాం

: మంత్రి ఉత్తమ్



సూర్యాపేట జిల్లా, నవంబరు 6 : కాళేశ్వరం కూలినా ఎస్సారెస్పీ ద్వారా తాము నీళ్లు అందించామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కేసీఆర్ హయాంలోనే కూలిందని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. మన మధ్య చిల్లర పంచాయతీలు వద్దని.. అందరం సమానమేనని తెలిపారు. నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని ప్రేలాపనలు చేసినా తెలంగాణలో మళ్లీ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభంజనమే వస్తుందని తెలిపారు.

ప్రభుత్వ పథకాల లబ్ధికి ఓటర్ ఐడీ..

బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ: కేంద్రంలో శాశ్వతంగా అధికారంలో కొనసాగేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికలను తారుమారు చేసి ప్రజల ఓటు హక్కును హరించేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను నిర్ధారించడానికి ఆధార్ కార్డులకు బదులుగా ఓటర్ ఐడీ కార్డులను ఉపయోగిస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆధార్‌కు బదులుగా ఓటర్ ఐడీ ఆధారంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం పౌరుల ప్రాథమిక హక్కులకు ముప్పు కలిగించవచ్చని ఎంపీ రాహుల్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రయోజనాలను పొందడాన్ని ఓటర్ల జాబితాలతో ముడిపెడుతున్నారని, అయితే ఆ జాబితాలను ఇప్పటికే తారుమారు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీని వ్యతిరేకించే లేదా విమర్శించే లక్షలాది మంది పేర్లను తొలగించడానికి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఉపయోగిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీజేపీని విమర్శించే వారిని లక్ష్యంగా చేసుకుని సంక్షేమ పథకాల ప్రయోజనాలను నిరాకరించే చేశారు.

మైనార్టీల విద్య, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

: భట్టి విక్రమార్క

హైదరాబాద్, నవంబరు 6 : మైనార్టీల విద్య, సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి భారీగా నిధులను కేటాయించామని పేర్కొన్నారు. షాదీ ముబారక్, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈరోజు (శుక్రవారం) ప్రజాభవన్‌లో మంత్రి అజారుద్దీన్‌తో కలిసి సమీక్షా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.నాంపల్లి హజ్‌హౌస్ పక్కన అసంపూర్తి భవన నిర్మాణానికి రూ.25 కోట్లు కేటాయించినట్లు మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. భవనంలో మైనార్టీ స్టడీ సర్కిల్, సంక్షేమ శాఖ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొఘల్‌పురా, బండ్లగూడలో రెండు స్టడీ సర్కిళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. మైనార్టీ విద్యాసంస్థల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం ఉండవద్దని ఆజ్ఞాపించారు.ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంలోకి ఈజిప్ట్, సౌదీ అరేబియాలను చేర్చినట్లు మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు

ఎస్టీ కమిషన్ ప్రాధాన్యం ఇవ్వాలి

: కవిత

హైదరాబాద్: తెలంగాణలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తమ పార్టీ డిమాండ్‌కు తలొగ్గే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. టీఆర్ఎస్ కారణంగానే ఆదివాసీలు, గిరిజనుల ఆకాంక్షలను గౌరవిస్తూ తెలంగాణ కేబినెట్ ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని చెప్పుకొచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కలిపి ఏర్పాటు చేయడంతో ఆ కమిషన్ అటు ఎస్సీలకు, ఇటు ఎస్టీలకు పూర్తి స్థాయిలో న్యాయం



చేయలేకపోయిందని కవిత అభిప్రాయపడ్డారు. సమాజంలో ఎస్సీలు, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు వేర్వేరుగా ఉన్నాయన్నారు. ఇప్పటికీ ఎస్సీలు పీడన, అణచివేత, దౌర్జన్యాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఆదివాసీలను రకరకాల పేర్లతో అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. జల్-జంగల్-జమీన్‌పై గిరిజనులు హక్కులు కోల్పోయే ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని కవిత పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏర్పాటు కానున్న ఎస్టీ కమిషన్ గిరిజనుల ఆకాంక్షలకు ప్రతీకగా నిలవాలని, వారి ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేలా పనిచేయాలని కవిత సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం..కాగా, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలు, హక్కులను కాపాడేందుకు వారికి వేర్వేరు కమిషన్లు అవసరమని కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. ఈ మేరకు నవంబర్ 5న జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 'తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చట్టం-2003'ను రద్దు చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

రూ.8,500 పాస్ రూ.4 వేలకే..

మెట్రో-ఆర్టీసీ పాస్



హైదరాబాద్:మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరల విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రారంభంలో భారీ ధరలతో అందుబా టులోకి తీసుకొచ్చిన కామన్ ట్రావెల్ పాస్‌పై ప్రయాణికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమై ంది. నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయిం చడంపై సామాన్య ప్రయాణికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ధరతో పాస్ తీసుకోవడం కంటే విడివిడిగా టికెట్లు కొనుక్కోవడమే మేలంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. దీంతో ధరలపై పునఃసమీక్షకు దిగిన ప్రభుత్వం తాజాగా భారీగా తగ్గింపులు ప్రకటించింది.అక్టోబర్ 2న హైదరాబాద్ మెట్రో, టీజీఎస్ఆర్టీసీ సంయుక్తంగా కామన్ ట్రావెల్ పాస్‌ను ప్రారంభించాయి. అప్పట్లో రోజువారీ పాస్ ధరను రూ.400గా, నెలవారీ పాస్ ధరను రూ.8,500గా నిర్ణయించారు. అయితే ఈ ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని, ప్రయాణికులపై అదనపు భారం పడుతుందని విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా నెలవారీ పాస్ ధరపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 12న ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ధరలను సమీక్షిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

భవిష్యత్ లో వైట్‌హౌస్ లో అడుగు పెట్టే ఏ అధ్యక్షుడైనా సరే..

ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్



అమెరికా : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో పరాజయాన్ని చవి చూసింది.. అధికార రిపబ్లికన్ పార్టీ. యూ ఎస్ కాంగ్రెస్ లో సెనెట్, హౌస్ ఆఫ్ రెప్రజెం టేటివ్స్ పై పట్టు కోల్పోయింది. ఈ ఎన్నికల అనంతరం దాదా పుగా మూడింతల మెజారిటీని సాధించింది ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ. డెమోక్రాట్ల ప్రభంజనం ముందు.. రిపబ్లికన్ల కంచుకోటలు సైతం తుడిచిపెట్టుకుపోయాయి. దశాబ్దాలుగా విజయానికి నోచుకోని చోట డెమోక్రాటిక్ జెండా ఎగిరింది.ఈ ఎన్నికల ఫలితాలు వెలువడిన మూడో రోజే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీస్ తో పాటు క్యాబినెట్ రూమ్ ను జాతీయ స్మారక చిహ్నాలుగా ప్రకటించారు. దీనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పైనా సంతకం చేశారు. భవిష్యత్ లో వైట్ హౌస్‌లోకి వచ్చే ఏ అధ్యక్షుడైనా సరే.. ఈ రెండింటి కార్యాలయాల మూల నిర్మాణాన్ని ఏ మాత్రం కూడా మార్చకుండా, వాటి స్వరూపాన్ని దెబ్బతీయకుండా అడ్డుకోవడమే దీని ప్రధాన ఉద్దేశం.జాతీయ స్మారక చిహ్నాలుగా మార్చడం వల్ల అందులో ఎలాంటి
మార్పులు చేర్పులు చేయడానికి వీలు ఉండదు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

రైతులకు కీలక హామీ..!!

అమరావతి: మురసు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. రైతులను పరామర్శించారు. జరిగిన నష్టం పైన వివరాలు సేకరించారు. ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పంటలకు చేయించిన బీమా పైన ఆరా తీసారు. నష్ట పోయిన రైతులకు తమ ప్రభుత్వం సాయం అందిస్తుందని స్పష్టం చేసారు. తుఫాను సమయంలో జిల్లెళ్ల అమ్మవారి భక్తులు అందించిన సాయం పైన తెలుసుకున్న సీఎం.. వారిని అభినందించారు.
మురసు తుఫాను కారణంగా జరిగిన నష్టం పైన సీఎం చంద్రబాబు బాధితులను కలిసారు. నేరు గా వారి నుంచి వివ రాలు సేకరించారు. ఏరియల్ సర్వేలో నష్టపోయిన పంటలను పరిశీలించిన చంద్రబాబు.. తుఫాను ప్రభావిత ప్రాంత రైతులను కలిసారు. బాపట్ల జిల్లా జిల్లెళ్లమూడిలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడారు.



సాగు కోసం ఇప్పటివరకు ఎంత పెట్టుబడి పెట్టారు? పంట చేతికి వచ్చే దశలో ఎంత మేర నష్టం వాటిల్లిందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కరవు పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం నీటిని అందించి పంటలను కాపాడిందని, అయితే పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను తీవ్ర నష్టం కలిగించిందని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఇదే సమయంలో రైతులు పంటల బీమా చేయించుకున్నారా అని చంద్రబాబు ఆరా తీశారు. ప్రకృతి విపత్తుల సమయంలో పంటల బీమాతో పాటు ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. పంటల బీమా వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లెళ్లమూడి వంతెన వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి వరద ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. వాగు ఉధృతి కారణంగా పలు ప్రాంతాలు నీట మునిగినట్లు అధికారులు
సీఎంకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

- కొల్లూరులో మిన్నంటిన రోదనలు
- బాధిత కుటుంబం.. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి



నవాబ్‌పేట, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చిన కాటు ఒక నిరుపేద కుటుంబాన్ని తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది. చేతికొచ్చిన కొడుకు అనంత లోకాలకు వెళ్లడంతో ఆ తల్లి గుండెకోత, రోదనలు కొల్లూరు గ్రామంలో విషాద ఛాయలు మహబూబ్‌నగ ర్ జిల్లా, నవాబ్‌పేట మండలం కొల్లూరు గ్రామానికి చెందిన వడ్ల అభిలాష్ అమ్మపురం – మొరంబాయి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సుమారు 15 ఏళ్ల క్రితమే తండ్రి అనారోగ్యంతో కన్నుమూయగా, తల్లి తన కూతురు, కొడుకు అభిలాష్‌లను ఎంతో శ్రమకోర్చి పెంచి పెద్ద చేసింది. ఇప్పుడిప్పుడే కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న కొడుకు హఠాన్మరణంతో ఆ తల్లి అచేతనంగా మారి రోదిస్తున్న తీరు గ్రామస్తులను కంటతడి పెట్టించింది.?తండ్రి లేని నిరుపేద కుటుంబానికి ఏకైక ఆధారమైన అభిలాష్ మృతి చెందడంతో ఆ తల్లీకూతుళ్లు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించి అండగా నిలవాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

3వ వార్డులో నీటి సమస్య పరిష్కారం

- ప్రజా సమస్యల పరిష్కారమే మా కర్తవ్యం: బోయ అశోక్



నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) : రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి, బోరు రిపేర్ చేయించి నల్లా పైపుల ద్వారా కాలనీకి నీటి సరఫరాను పునరుద్ధరించా మని పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ అశోక్ తెలిపారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ... "గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉంది. ప్రజా సమస్యల పరి ష్కారమే మా ప్రథమ కర్తవ్యం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం" అని అన్నారు. ?ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు మరాఠీ సురేష్, కాశ యాదయ్య, శ్యామ్ సుందర్, మల్లేష్, ఎల్లారాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులందరు తమ ఓఓటు నమోదు చేసుకోండి

- బొంపల్లి పదోవ వార్డు సభ్యుడు కొనగాళ్ల నర్సిములు




దోమ, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) : రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని బొంపల్లి పదోవ వార్డు సభ్యుడు కొనగాళ్ల నర్సిములు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటర్ నమోదుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిన నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యం కల్పించిన విలువైన ఆయుధమని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదులో సందేహాలు, ఇబ్బందులు ఉంటే తమను సంప్రదిస్తే నమోదు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పేద ప్రజలకు పురుగులు పట్టిన రేషన్ బియ్యం పంపిణి...

- ప్రజల ప్రాణాలతో అధికారుల, రేషన్ డీలర్ల చెలగాటం..
- రేషన్ షాప్‌లో పురుగులు పట్టిన బియ్యం కలకలం...
- డీలర్ ఆగడాలపై పౌరుషం, గ్రామస్తుల తీవ్ర ఆగ్రహం..





దోమ, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలోని ఉచిత రేషన్ షాప్‌లో తీవ్ర నిర్లక్ష్యం వెలుగు చూసింది. పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యంలో పురుగులు, ఉల్లెడ, ఉండలు కట్టి నాసిరకంగా ఉండటంతో తీవ్ర కలకలం రేగింది. ఒక వైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజల ఆకలి తీర్చాలనే ఉన్నతాశయంతో నాణ్యమైన ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని చెబుతుంటే, మరో పక్క దాదాపూర్ రేషన్ డీలర్ మాత్రం నాసిరకం, పురుగులు పట్టిన బియ్యాన్ని గ్రామ ప్రజలకు పంపిణీ చేయడానికి తెగబడ్డాడు. పురుగులు పట్టిన నాసిరకం బియ్యం పంపిణీపై గ్రామస్తులు, కార్డుదారులు డీలర్‌ను ప్రశ్నించగా.. తీవ్ర నిర్లక్ష్యంతో, బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చాడు. "వచ్చిన బియ్యమే వేస్తా.. నా ఇష్టం! మీకు దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ పౌరుషంతో మాట్లాడటం గ్రామస్తులలో మరింత ఆగ్రహాన్ని రగిల్చింది. అధికారుల అండదండలు ఉన్నాయనే ధీమాతోనే డీలర్ ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాడని ప్రజలు మండిపడుతున్నారు.

– రంగంలోకి దిగిన బీఆర్ఎస్ నాయకులు, రేషన్ షాప్ మూసివేత..

విషయం తెలుసుకున్న దాదాపూర్ బీఆర్ఎస్ నాయకులు వెంటనే రేషన్ షాప్‌ను సందర్శించి, బియ్యాన్ని పరిశీలించారు. నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడే బియ్యాన్ని పంపిణీ చేయకూడదని, నాణ్యమైన బియ్యం తెచ్చిన తర్వాతే పంపిణీ ప్రారంభించాలని స్పష్టం చేస్తూ రేషన్ షాప్‌ను మూసివేయించారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యం ఇస్తున్నామని చెబుతున్నా, అధికారుల పర్యవేక్షణ లోపం మరియు కొంతమంది డీలర్ల స్వార్థం వల్ల ఇలాంటి నాసిరకం బియ్యం పేదల కడుపులోకి వెళుతున్నాయని గ్రామస్తులు ధ్వజమెత్తారు. తక్షణమే సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన రేషన్ డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, దాదాపూర్ గ్రామానికి నాణ్యమైన సన్నబియ్యం పంపాలని డిమాండ్ చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, గురుచరణ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు మద్దతు తెలిపారు.

– జిల్లా అంతటా ఇదే గోడు – నిద్రమత్తులో పౌరసరఫరాల శాఖ

తెలంగాణ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని గంభీర ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు, రేషన్ డీలర్ల కుమ్మక్కుతో నిరుపేదలకు పురుగులు పట్టిన బియ్యమే దిక్కవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ?పౌరసరఫరాల శాఖ పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు లేని బియ్యాన్ని సరఫరా చేస్తున్నా ఉన్నతాధికారులు కళ్ళు అప్పగించి చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అక్రమాలు.

- ఉన్న ఇల్లు కూల్చేయించి రోడ్డున పడేశారు - బాధితురాలు షాహిన్
- సొంత పార్టీ నాయకులపైనే కార్యకర్తల తిరుగుబాటు
- పేదలను మోసం చేసి నాయకులకు కట్టబెట్టారంటూ ఆరోపణలు
- జిల్లా అధికారులు విచారణ జరిపి అనువులకు న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్



పరిగి, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు తీవ్ర సంచలనంగా మారింది. అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తూ, ఇప్పటికే స్వంత ఇళ్లు ఉన్న కాంగ్రెస్ నాయకులకే మళ్లీ ఇళ్లను కట్టబెడుతున్నారంటూ బాధితులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఊళ్లోని స్థానిక కాంగ్రెస్ నాయకుల అక్రమాలు, మోసపూరిత హామీలపై బాధితులు ఒక్కొక్కరుగా విరుచుకుపడ్డారు. ఉన్న ఇంటిని కూల్చేయించి రోడ్డున పడేశారు: షాహిన్ తీవ్ర ఆవేదన మా కుటుంబం గత ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉంది. మా మా మామ, నా భర్త,మా పిల్లలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, నాయకుల గెలుపు కోసం రాత్రింబవళ్లు ఎంతో కృషి చేశారు. అలాంటిది ఈరోజు మాకు ఇంతటి ద్రోహం జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు" అని షాహిన్ కన్నీటిపర్యంతమ య్యారు. గ్రామానికి చెందిన కొందరు బడా కాంగ్రెస్ నాయకులు మా వద్దకు వచ్చి మాట్లాడారు. 'మీకు తప్పకుండా రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాం. ఈ ఇంట్లో ఉంటే ప్రమాదం, వెంటనే దీన్ని కూల్చివేసి ప్లాట్ లెవల్ చేసి పెట్టుకోండి' అని నమ్మబలికారు. నాయకుల మాటలను నిజమని నమ్మి, ఉన్న ఇంటిని కూడా కూల్చేసి, ప్రస్తుతం ఊరిలోనే వేరొకరి ఇంట్లో అద్దెకు నివాసం ఉంటున్నాం. ?తీరా ఇప్పుడు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా చూస్తే మా పేరు ఎక్కడా లేదు! నాయకులను నిలదీస్తే బాధ్యతారాహి త్యంగా మా ట్లాడుతున్నారు. రేపు మాకు ఉండటానికి నీడ లేక, ఇల్లు లేక రోడ్డున పడితే ఎవరు బాధ్యత వహిస్తారు? ఇళ్లు ఉన్న కాంగ్రెస్ నాయకులకు, స్వంత మేడలు ఉన్నవారికి మళ్లీ ఇళ్లు కట్టబెడుతూ, నిజమైన నిరుపేదలమైన మా పొట్ట కొడుతున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ సొంత మనుషులకే ఈ స్థాయిలో వెన్ను పోటు పొడిచిన గ్రామీణ కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఎప్పటికీ క్షమించరు. అర్హులకు న్యాయం జరగకపోతే ఊరు ఊరంతా ఏకమై నాయకుల అక్రమాలను నిలదీస్తాం" అని షాహిన్ ఘాటు వ్యాఖ్యలతో తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



– శేఖర్ ఆగ్రహం

నేను కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్‌గా ఉంటూ, ప్రజాసేవలో ఉన్నప్పటికీ నాకే ఈ పార్టీ నాయకులు తీవ్ర అన్యాయం చేశారు. ఇన్ని రోజులుగా నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని చెప్పి, చివరికి నమ్మించి దారుణంగా మోసం చేశారు" అని కాంగ్రెస్ వార్డు మెంబర్ లింగాగళ్ల శేఖర్ తన ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.నాకు సొంతంగా ఇల్లు లేక, ఒక రేకుల డబ్బాను ఏర్పాటు చేసుకుని, నా భార్యాపిల్లలతో కలిసి అదే చిన్న డబ్బాలో కాలం వెళ్లదీస్తున్నాను. వర్షం వస్తే తడిసిపోతూ, ఎండకు మాడిపోతూ మేము పడుతున్న బాధలు గ్రామంలోని నాయకులందరికీ తెలుసు. 'శేఖర్.. నీకు ఖచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం' అని నమ్మబలికారు. తీరా జాబితా వచ్చేసరికి నా పేరు గాలికి వదిలేశారు. ?గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ స్వార్థం కోసం, స్వంత అనుచరులకు, ఇప్పటికే పక్కా ఇళ్లు ఉన్న ధనవంతులకే మళ్లీ ఇందిరమ్మ ఇళ్లను కట్టబెడుతున్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు, ప్రజాప్రతి నిధులకు దక్కాల్సిన ఫలాలు దళారుల, నాయకుల పాలు కావడం దారుణం. గ్రామ కాంగ్రెస్ నాయకుల స్వార్థ పూరిత నిర్ణయాల వల్ల నిజమైన పేదలు నాశనమైపోతున్నారు. నా లాంటి వార్డు మెంబర్‌కే ఇల్లు దక్కకుండా మోసం చేసిన నాయకులు ఇక సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు?" అంటూ స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై శేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

– ఇళ్లు ఉన్నవారికే మళ్లీ ఇళ్లా?: బిస్మిల్లా, కుదుస్, ఆరోపణలు...

నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. అర్హులైన నిరుపేదలను దారుణంగా మోసం చేశారు" అని గ్రామానికి చెందిన బిస్మిల్లా, కుదుస్, బహిరంగంగా ఆరోపించారు. మాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని చెప్పి అధికారులు, స్థానిక నాయకులు పెద్ద పెద్ద మాటలు చెప్పారు. వారి మాటలు నమ్మి మేము ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. కానీ తీరా జాబితా బయటకు వచ్చాక చూస్తే మాకు తీవ్ర నిరాశే మిగిలింది. గ్రామంలో ఇప్పటికే రెండంతస్తుల మేడలు, పక్కా ఇళ్లు ఉన్న కాంగ్రెస్ నాయకులకు, వారి బంధువులకే మళ్లీ కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించుకున్నారు. ?ఇల్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్న మమ్మల్ని పూర్తిగా పక్కన పెట్టేశారు. నిరుపేదల కడుపు కొట్టి, అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించడం ఏ రకమైన న్యాయం? కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలి. నారాయణపూర్‌లో జరిగిన ఈ అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి ఇచ్చిన మంజూరులను రద్దు చేసి, నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే వరకు మేము ఊరుకోం" అని హెచ్చరించారు.

రేకుల డబ్బాలో బతుకుతున్న నాకే ఇల్లు ఇవ్వరా..

హకింపేట్ ఎడ్యుకేషనల్ హబ్‌లో వలస కూలీల కన్నీటి గోడు

■ కాంట్రాక్టర్, పాలకుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం..



దుద్యాల, నవంబర్ 1 (తెలంగాణ డైలీ న్యూస్) :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిష్టాత్మక కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం పోలేపల్లిలో నిర్మిస్తున్న హకింపేట్ ఎడ్యుకేషనల్ హబ్ పనుల్లో తీవ్ర ఉద్రిక్తత, ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణం పేరుతో భారీ ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నిర్మాణంలో పాలుపంచుకుంటున్న వలస కూలీల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కాంట్రాక్టు దక్కించుకున్న కె.ఎల్.ఎస్.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిర్లక్ష్యం, స్థానిక అధికారుల అనాలోచిత వైఖరి పాలకుల పర్యవేక్షణా లోపం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

– కూలి డబ్బులు రాక అరిగోస.. కన్నీటిపర్యంతమైన వలస కార్మికులు

పోలేపల్లి ఎడ్యుకేషనల్ హబ్ పనుల కోసం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వలస కూలీలు రాత్రింబవళ్లు తమ స్వేదాన్ని చిందించి శ్రమిస్తున్నారు. అయితే, వారు చేసిన కష్టానికి తగిన ప్రతిఫలం చెల్లించడంలో కె ఎల్ ఎస్ ఆర్ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం తీవ్ర అలసత్వం వహిస్తోంది. గత కొంతకాలంగా కూలి డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుండటంతో కూలీల కుటుంబాలు ఆకలితో అలమటించే పరిస్థితి దాపురించింది. మా కష్టాన్ని నమ్ముకుని వేల కిలోమీటర్ల దూరం నుంచి పని కోసం ఇక్కడికి వచ్చాం. పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్నా మాకు రావాల్సిన కూలి డబ్బులు ఇవ్వకుండా తీవ్రంగా వేధిస్తున్నారు. దీపావళి వంటి పెద్ద పండుగ దగ్గరపడుతున్న తరుణంలో స్వగ్రామాల్లో ఉన్న మా కుటుంబాలకు డబ్బులు ఎలా పంపించాలి? పిల్లలకు కొత్త బట్టలు, పండుగ ఖర్చుల కోసం ఊర్లో వాళ్లు ఎదురుచూస్తుంటే ఇక్కడ మా దగ్గర చిల్లిగవ్వ కూడా లేదు" అంటూ వలస కూలీలు కన్నీటిపర్యంతమయ్యారు.

– స్థానిక పాలకులు, అధికారుల పర్యవేక్షణా రాహిత్యం

ప్రజాప్రతినిధులు, స్థానిక పాలకులు మరియు సంబంధిత శాఖల అధికారులు ఈ ప్రాజెక్టు పనులపై సరైన పర్యవేక్షణ ఉంచకపోవడం వల్లే కాంట్రాక్టు సంస్థల ఆగడాలు మితిమీరిపోతున్నాయని స్థానికులు, కూలీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నియోజకవ ర్గంలోనే ఇలాంటి అన్యాయం జరుగుతున్నా స్థానిక యంత్రాంగం పట్టించుకోక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. కాంట్రాక్టర్ల స్వలాభం కోసం నిరుపేద కూలీల కడుపు కొడుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ?సిఎం రేవంత్ రెడ్డి పర్యటనలో నిరసన తెలిపేందుకు సిద్ధం ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే కొడంగల్ పర్యటనకు రానున్న నేపథ్యంలో తమ ఆవేదనను, కాంట్రాక్టర్ స్థానిక అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన దృష్టికి నేరుగా తీసుకెళ్తామని వలస కూలీలు స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ (కే ఎల్ ఎస్ ఆర్ కన్‌స్ట్రక్షన్స్) ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఘనంగా గ్యార్మి షరీఫ్ వేడుకలు.

■ ఆర్టీసీ లాభాల బాటలో పయనించాలి: హనుమంతు ముదిరాజ్

■ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: రాకంచెర్ల పెంటయ్య



పరిగి, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
డిపో ఆవరణలో ముస్లిం సోదరులు నిర్వహించిన పద్నాలుగో రాత్రి (గ్యార్మి షరీఫ్) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ జాతీయ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మరియు ప్రయాణ ప్రాధికార సంస్థ ఉద్యోగుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు రాకంచెర్ల పెంటయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ... సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ మనఃశాంతితో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రయాణ ప్రాధికార సంస్థలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, సురక్షిత ప్రయాణాన్ని అందిస్తూ అన్ని విభాగాల్లోనూ సంస్థ ఆర్థికంగా లాభాల బాటలో పయనించాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

– కార్మికులందరూ ఐక్యమతతో మెలగాలి.. రాకంచెర్ల పెంటయ్య

అనంతరం ఉద్యోగుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు రాకంచెర్ల పెంటయ్య మాట్లాడుతూ... డిపోలో సర్వమత సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని, కార్మికులందరూ ఐకమత్యంతో మెలిగి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూనే, ప్రయాణ ప్రాధికార సంస్థ పురోగతిలో ఉద్యోగులంద రూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షే మానికి తమ సమాఖ్య ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఆర్టీసీ డిపో సెక్రెటరీ ప్రసాద్ కుమార్, వివిధ ప్రయాణ ప్రాధికార సంస్థ కార్మిక సంఘాల డిపో నాయకులు, ఉద్యోగులు, డిపో పర్యవేక్షకులు,సిబ్బందిముస్లింసోదరులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రుసుంపల్లికి ఆర్టీసీ బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలి..

■ పరిగి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన డాక్టర్ వెన్న ఈశ్వరప్ప

■ బస్సు రాక విద్యార్థుల ఇబ్బందులు...

■ 3 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం



గండీడ్, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్‌నగర్ జిల్లా, పరిగి నియోజకవర్గం, గండీడ్ మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామానికి ఎన్నో సంవత్సరాల నుంచి వస్తున్న బస్సు సర్వీసును గత ఏడాది కాలంగా నిలిపివేయడం శోచనీయమని, వెంటనే ఆ బస్సు సర్వీసును యథావిధిగా నడపాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప డిమాండ్ చేశారు. రుసుంపల్లి గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ పరిగి డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో ఐనాపూర్ నుండి మహబూబ్‌నగర్ వెళ్లే బస్సు రోజువారీగా ఉదయం 8:30 గంటలకు, సాయంత్రం 5:30 గంటలకు రుసుంపల్లి గ్రామానికి వచ్చి వెళ్లేది. అయితే గత ఏడాది కాలంగా ఈ బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బరువైన బ్యాగులు భుజాన వేసుకుని సుమారు మూడు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లి అక్కడ బస్సు ఎక్కాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ప్రజలు కూడా రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.?ఈ సందర్భంగా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ... "ఏళ్ల తరబడి వస్తున్న బస్సు సర్వీసును అకస్మాత్తుగా నిలిపివేయడంతో గ్రామీణులు, ముఖ్యంగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి రావడం వల్ల సమయం వృథా కావడమే కాకుండా విద్యార్థులు శారీరకంగా నలిగిపోతు న్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రుసుంపల్లి గ్రామానికి పాత సమయాల ప్రకారమే బస్సును పునరుద్ధరించాలి. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడం అధికారుల బాధ్యత. బస్సు సర్వీస్ నడిపి విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామప్రజల రవాణా ఇబ్బందులను వెంటనే తీర్చాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల మాజీ ఎంపీపీ కొమిరి లక్ష్మయ్య, టెలికాం బోర్డు మెంబరు పెంటయ్య గుప్తా, మహ్మద్బాద్ మండల అధ్యక్షులు మూస నరసింహులు, గండేడ్ మండల బిజేపిఎం అధ్యక్షులు యాదగిరి, నస్కల్ మాజీ సర్పంచ్ కాసుల శ్రీనివాస్, తుప్ప విజయ్ కుమార్, జాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన త్రయోదశి వేళ బంగారం దుకాణాల్లో పెరిగిన రద్దీ - వెండి, లైట్ వెయిట్ జ్యువెల్లరీకి హై డిమాండ్?!



ధన త్రయోదశి వేళ బంగారు దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఈ పండుగ రోజున పుత్తడి కొనుగోలు చేస్తే సంపద పెరుగుతుందని కొందరి నమ్మకం. ఈ మేరకు ఏటా ధన త్రయోదశిరోజున బంగారం, వెండి కొనుగోళ్లు జోరుగా సాగుతుంటాయి. అయితే గతేడాది తో పోలిస్తే ఈ సారి దుకాణాల్లో కొనుగోలు దారుల సంఖ్యపెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. పెద్దమొత్తాల్లో కాకపోయినా కనీసం గ్రామైనా కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా వెండి , లైట్ వెయిడ్ జ్యువెల్లరీకి మంచి డిమాండ్ ఎర్పడిందంటున్న ట్విన్ సిటీస్ జ్యువెల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ ప్రవీణ్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

తెలుగు ప్రజలకు బంగారమే ఒక ఆస్తి

దక్షిణ భారతదేశంలో బంగారాన్ని ఒక ఆస్తిగా పరిగణిస్తారు. కొందరు వివాహాల కోసం ముందుగానే గోల్డ్?ని కొనుగోలు చేస్తారు. చాలా మంది పండగలు, ఆఫర్ల వేళ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుంటారు. ఒక దశలో 1,85 స్థాయికి చేరుకున్న ధర ఆ తర్వాత 140కి చేరింది. మళ్లీ గత రెండు రోజుల్లోనే గోల్డ్? రేట్? రూ.5000 నుంచి రూ.6000 వరకు పెరిగింది. నేడు ధన త్రయోదశి కారణంగా ప్రజలు మళ్లీ బంగారం కోనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుత ధరల ధోరణి ఇలాగే కొనసాగితే రాబోయే ఏళ్లలో గోల్డ్? రేట్? రూ.20,000 మార్కును దాటే అవకాశం ఉంది. బంగారం కొని పెట్టుకుంటే అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని ట్విన్ సిటీస్? జ్యువెల్లర్స్ అసోసియేషన్? సెక్రటరీ ప్రవీణ్? వివరించారు.

ధన త్రయోదశి వేళ బంగారం దుకాణాల్లో పెరిగిన రద్దీ

ధన త్రయోదశి సందర్భంగా బంగారం, వెండి కొనుగోళ్లకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఆ రోజున బంగారం, వెండి, కొత్త పాత్రలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని చాలామంది భావిస్తారు. ముఖ్యంగా బంగారం కొనుగోలు చేస్తే లక్ష్మీదేవి అనుగ్రహం లభించి, ఇంట్లో సంపద పెరుగుతుందని నమ్ముతారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పెరిగాయి. నేడు బంగారం దుకాణాల్లో కొనుగోలు జోరుగా సాగుతున్నాయి. నేడు రిలేషన్? మేకింగ్ డే అని కూడా చెప్పవచ్చు.

ట్రెండింగ్‌లో లైట్ వెయిట్ జ్యువెల్లరీ

పటటండి ఆభరణాల ధరలు రూ.40 వేల నుంచి రూ. లక్షల వరకు చేరింది. ధన త్రయోదశి వేళ వెండి వస్తువుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. అలా అని బంగారం పట్ల డిమాండ్? ఏమాత్ర తగ్గలేదు. ప్రస్తుతం దుకాణాల్లో బంగారం, వెండి రెండు బాగా అమ్ముడుపోతున్నాయి. ఇటీవల లైట్ వెయిట్ జ్యువెల్లరీకి కొనుగోలు గణనీయంగా పెరిగింది. ప్రజలు సాధారణంగా బరువైన ఆభరణాలను ధరించడానికి ఇష్టపడటం లేదు. ట్రెండ్?కి తగ్గట్టుగా వాళ్లు కూడా మారుతూ ప్రతికొత్త ఆభరణాల వేసుకోవడానికి లైట్? వెయిట్? జ్యువెల్లరీపై ఆసక్తి చూపుతున్నారు.

బీఐఎస్ హాల్‌మార్క్‌తోనే ఆభరణాలకు అసలైన భరోసా

బంగారం రీసేల్‌లో చేసే సమయంలో ఎలాంటి సమస్య రాదు. బీఐఎస్? హాల్?మార్క్? వచ్చిన తర్వాత ఆభరణాలకు అసలైన భరోసా లభిస్తుంది. కానీ దక్షిణ భారతదేశంలో ప్యూరిటీకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇక్కడి ప్రజలు బంగారం 22 క్యారెట్ల , డైమండ్?లో 18 క్యారెట్లు ఉండాలి. అలా ఉంటేనే దాన్ని స్వచ్ఛతగా ఉందని? పరిగణిస్తారు. ఉత్తర భారతదేశంలో అయితే 14,12,9 క్యారెట్ల?పై ఎక్కువ ఆసక్తి చూపుతారు. అదే దక్షిణ భారతదేశంలో అయితే కచ్చితంగా బంగారం 22 క్యారెట్లే ఉండాలి. అంతేకంటే తక్కువ క్యారెట్ల ఉంటే దాన్ని బంగారంగా కూడా పరిగణించరని జ్యువెల్లర్స్ సోసియేషన్ సెక్రటరీ ప్రవీణ్ వెల్లడించారు.

కొత్తపల్లి గ్రామసభలో సర్పంచ్ భర్త రౌడీయిజం..

■ వీడియో తీశాడని వార్డు సభ్యుడుపై దాడి..

■ సర్పంచ్ భర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



– సర్పంచ్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహజ్వాలలు

చౌడాపూర్, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :
వార్డు సభ్యుడిపై సర్పంచ్ భర్త దౌర్జన్యం పెండింగ్ బిల్లుల చర్చ సందర్భంగా ఘర్షణ.. దుర్భాషలాడుతూ భౌతిక దాడి, సర్పంచ్ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న గ్రామస్తులు, బాధ్యులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తతలకు, ఘర్షణకు దారితీసింది. సర్పంచ్ జంబుల రజిత నర్సింలు అధ్యక్షతన గ్రామ పనుల పురోగతి, సమస్యలపై చర్చించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. సమావేశం సందర్భంగా గత మాజీ సర్పంచ్ హయాంలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి హాజరై, తన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సర్పంచ్‌తో చర్చిస్తున్నా రు. ఈ క్రమంలో స్థానిక వార్డు సభ్యుడు కటికె యాదిలాల్ సభ జరుగుతున్న తీరును, బిల్లుల చర్చను తన సెల్‌ఫోన్‌లో వీడియో రికార్డింగ్ చేయడానికి ప్రయత్నించాడు. దీనిని గమనించిన సర్పంచ్ భర్త జంబుల నర్సింలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. 'వీడియో ఎందుకు తీస్తున్నావ్' అంటూ తీవ్ర పదజాలంతో వార్డు సభ్యుడిపై బూతు మాటలతో విరుచుకుపడ్డాడు. అంతేకాకుండా, ప్రజాప్రతినిధులందరి ముందే వార్డు సభ్యుడిపై దౌర్జన్యానికి దిగి భౌతిక దాడికి పాల్పడ్డాడు. సభలో ఉన్న ఇతర సభ్యులు, ప్రజలు లబోదిబోమంటుండగానే ఈ ఘటన జరగడంతో గ్రామసభ ఒక్కసారిగా రసాభాసగా మారింది.

– కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

పవిత్రమైన గ్రామసభ వేదికగా వార్డు మెంబర్‌పై సర్పంచ్ భర్త దాడికి తెగబడటంపై కొత్తపల్లి గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సర్పంచ్ రజిత మరియు ఆమె భర్త నర్సింలు ధోరణిపై ప్రజలు బహిరంగంగానే తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికార గర్వంతో గ్రామ పంచాయతీ వ్యవ హారాల్లో సర్పంచ్ భర్త జోక్యం చేసుకోవడమే కాకుండా, ప్రశ్నించే వార్డు సభ్యులపై రౌడీయిజం చేయడం ఏంటని నిలదీస్తున్నారు. అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లులపై పారదర్శ కంగా చర్చ జరగకుండా భయాందోళనలు సృష్టించేందుకే ఈ రకమైన దాడులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను పరిష్కరించుకోవాల్సిన గ్రామసభలో ఇటువంటి దాష్టీకాలకు పాల్పడటం సరికాదని, ప్రజల సమక్షంలో ప్రజాప్రతినిధులు సంయమనం పాటించకపోవడం శోచనీయమని స్థానికులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వార్డు సభ్యుడిపై దాడికి పాల్పడిన సర్పంచ్ భర్తపై సత్వరమే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, పంచాయతీ రాజ్ నిబంధనల ప్రకారం సర్పంచ్ వర్గంపై కఠినంగా వ్యవహరించాలని కొత్తపల్లి గ్రామస్తులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.



బీసీ-ఏ రిజర్వేషన్ల పరిరక్షణకు బైక్ ర్యాలీ...

బీసీ-ఏలోని కులాల వారంతా ఐక్యంగా తరలిరావాలి...

పెద్దమందడి నవంబర్ 6: బీసీ-ఏ వర్గానికి చెందిన బోయ, చాకలి, మంగలి, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, మేదర, గంగపుత్ర తదితర కులాల ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ-డీలో ఉన్న ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చే అంశంపై చేసిన ప్రకటన నేపథ్యంలో బీసీ-ఏ వర్గాల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలో చేర్చడం వల్ల ఇప్పటికే బీసీ-ఏలో ఉన్న కులాల రిజర్వేషన్లు, వాటి ద్వారా భవిష్యత్తు తరాలకు లభించాల్సిన విద్యా, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయా కులాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో బీసీ-ఏ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా తమ నిరసన, అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నారు.కావున పెద్దమందడి గ్రామంలోని బీసీ-ఏ వర్గాలకు చెందిన బోయ, చాకలి, మంగలి, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, మేదర, గంగపుత్ర తదితర కులాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో బైక్‌లతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

జిహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్ 2026 ముగింపు సంబరాలు: టీమ్ ఈవెంట్స్‌లో హెడ్ ఆఫీస్ ఘన విజయం





హైదరాబాద్, నవంబర్ 06):

జిహెచ్ఎంసీ (+నవీజ) ఉద్యోగుల కోసం గత ఐదు రోజులుగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ 2026 శుక్రవారం ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో జిహెచ్ఎంసీ కమిషనర్, అడిషనల్ కమిషనర్ (స్పోర్ట్స్), అడిషనల్ ఎస్పీ (విజిలెన్స్) లతో కలిసి విజేతలకు, రన్నరప్‌లకు బహుమతులు మరియు ట్రోఫీలను అందజేశారు.

ఈ క్రీడా పోటీల్లో జిహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ విభాగం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆధిపత్యం చెలాయించింది. జట్టు విభాగాల్లో ప్రతిభ చూపి క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ మూడింటిలోనూ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది.

విజేతల వివరాలు:

వాలీబాల్: మొదటి స్థానం హెడ్ ఆఫీస్, రెండో స్థానం చార్మినార్, మూడో స్థానం ఖైరతాబాద్.

కబడ్డీ: మొదటి స్థానం హెడ్ ఆఫీస్, రెండో స్థానం రాజేంద్రనగర్, మూడో స్థానం చార్మినార్.

క్రికెట్: మొదటి స్థానం హెడ్ ఆఫీస్, రెండో స్థానం సికింద్రాబాద్, మూడో స్థానం శంషాబాద్.

ఈ సందర్భంగా కమిషనర్ విజేతలను అభినందిస్తూ, ఉద్యోగులందరూ క్రీడలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారఢ్యం, ఆరోగ్యం పెరగడమే కాకుండా ఉద్యోగుల మధ్య సమష్టి తత్వం మరియు ఉత్సాహం పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలు ఉద్యోగుల మధ్య ఐక్యత, క్రీడాస్ఫూర్తిని నింపుతూ ముగిసాయి.

సుకన్య సమృద్ధి యోజన నమోదును వేగవంతం చేయాలి

-- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జ బ్యూరో, నవంబర్ 06



ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి ఉన్నత విద్య, భవిష్యత్తు అవసరాలకు ఆర్థికంగా తోడ్పడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లిసుకన్య సమృద్ధి యోజన -- పథకం కింద అర్హులైన బాలికలందరికీ ఖాతాలు ప్రారంభించేలా నవంబర్ నెలలో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సుకన్య సమృద్ధి యోజన అమలుపై అన్ని సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఆడపిల్లకు సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నవంబర్ లో అర్హులైన బాలికలందరికీ సుకన్య సమృద్ధి ఖాతాల నమోదు ప్రక్రియను విస్తృత స్థాయిలో చేపట్టి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గణేశ్వర్, మున్సిపల్ కమిషనర్ నవీన్ విద్యాశాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, ఆర్డీవో రమాదేవి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రక్షాళనతోనే పారదర్శక ఎన్నికలు

- **ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**
- **బూత్ స్థాయిలో జాబితాలను పక్కాగా తనిఖీ చేయాలి..**
- **జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్**
- **జాబితాలో తప్పులుంటే గడువులోగా సరిదిద్దుకోండి..**
- **అసెంబ్లీ ఇంచార్జి మారుతి కిరణ్ బూనేటి**
- **నకిలీ నమోదుల ఏరివేతతో ఓటర్ల జాబితా పవిత్రత కాపాడవచ్చు..**
- **రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ విన్న ఈశ్వరప్ప**





పరిగి, నవంబర్ 07 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలంటే ఓటర్ల జాబితా అత్యంత ఖచ్చితంగా, నిష్పక్షపాతంగా ఉండాలని నాయకులు బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఎనికే ఫంక్షన్ హాల్ లో మేధావుల సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, అదే సమయంలో ఒకే వ్యక్తి పేరు వేర్వేరు చోట్ల నమోదు కాకుండా చూడటం చాలా ముఖ్యం. మరణించిన వారు లేదా శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లను పారదర్శక పద్ధతిలో తొలగిస్తూనే, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్త వహించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ?పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్పందిస్తూ, ఓటర్ల జాబితా రూపకల్పనలో అత్యంత పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేదా డిజిటల్ పద్ధతులు కేవలం పాలనాపరమైన సహాయం కోసం మాత్రమే ఉపయోగపడతాయి తప్ప, పేర్లను చేర్చడం లేదా తొలగించడం లాంటి కీలక నిర్ణయాలను చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం అధికారులే స్వయంగా పరిశీలించి తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా పట్ల ప్రజల్లో ఎలాంటి అపోహలు అక్కర్లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని పిలుపునిచ్చారు.

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి - జిల్లా అధ్యక్షులు రమేష్

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడుతూ...జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో ఈ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. బూత్ స్థాయి నుండి జాబితా తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు క్షేత్రస్థాయి కార్యకర్తలు ఈ ప్రక్రియలో క్రియాశీలక భాగస్వాములు కావాలని, తప్పులను సరిదిద్దడంలో ప్రజలకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

- పొరపాట్లు ఉంటే నిర్ణీత గడువులోపు సరి చేసుకోవాలి..

మారుతి కిరణ్

ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జి మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ...అసెంబ్లీ ఇంచార్జి మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ, స్థానిక స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేనివారు లేదా తప్పులు ఉన్నవారు ప్రభుత్వం సూచించిన దరఖాస్తు ఫారాలను (కొత్త నమోదుకు, వివరాల సవరణకు మరియు తొలగింపుల అభ్యంతరాలకు సంబంధించిన ఫారాలను) నిర్ణీత గడువులోగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎవరికైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను లేదా పార్టీ ప్రతినిధులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

- ఎస్ఐఆర్ పై తప్పుడు ఆరోపణలు సరే కాదు - డాక్టర్ వెన్న ఈశ్వరప్ప

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ...నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో పారదర్శకతను మెరుగుపరిచేందుకు చేపట్టిన ఈ సవరణను ప్రతి ఒక్కరూ స్వాగతించాలని కోరారు. తప్పుడు నమోదులను తొలగించడం, నకిలీ ఎంట్రీలను ఏరివేయడం జాబితా పవిత్రతను కాపాడుతుందని తెలిపారు. ప్రతిపక్షాల ఆరోపణలలోని వాస్తవాలను బేరీజు వేసుకుంటూ, చట్టపరమైన నిబంధనల మేరకే ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పన, సవరణ అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, ఇందులో ప్రజల భాగస్వామ్యం, అధికారుల బాధ్యత సమానంగా ఉంటాయని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరునికి న్యాయం జరిగేలా చూస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత బలపరచడానికి అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల సంఘాలు ప్రజాసంఘాలు మహిళలు పాల్గొన్నారు

అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న సీనియర్ నాయకుడు బుల్లెట్ రమేష్ గుప్తాకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రూ. లక్ష రూపాయల ఆర్థిక సాయం

బాలానగర్ నవంబర్ 07

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పిస్తూ, ఆపద సమయంలో అండగా నిలవడంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. బాలానగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు బుల్లెట్ రమేష్ గుప్తా అనారోగ్య కారణాలతో శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానవతా దృక్పథంతో స్పందించారుసైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ గుప్తాను పరామర్శించిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ రమేష్ గుప్తాకు ధైర్యం చెబుతూ, ఎలాంటి ఆందోళన చెందవద్దని, త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా, కష్టకాలంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక కార్యకర్త అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో స్వయంగా స్పందించి సహాయం చేయడం ద్వారా ఎమ్మెల్యే తన సేవాభావాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు.

-- కార్యకర్తలే కుటుంబ సభ్యులు!

రాజకీయాల్లో కార్యకర్తలు కేవలం పార్టీకి చెందిన వ్యక్తులు మాత్రమే కాదని, వారిని తన కుటుంబ సభ్యులుగా భావించి వారి సుఖదుఃఖాల్లో పాలుపంచుకోవడమే నిజమైన నాయకత్వమని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. ప్రజా సమస్యల పరిష్కారంలోనే కాకుండా, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల సంక్షేమంలోనూ ముందుండే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాటు ఆత్మస్థైర్యాన్ని నింపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సేవా దృక్పథం అభినందనీయమని పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. ఆపదలో ఆదుకునే నాయకుడే నిజమైన నాయకుడు అన్న మాటకు నిదర్శనంగా నిలిచిన మాధవరం కృష్ణారావుకు కార్యకర్తల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
శనివారం, నవంబర్ 07, 2026

వన్డేల్లో గిల్ నంబర్ వన్.. టాప్-10లోకి విరాట్ కోహ్లీ ఎంట్రీ



2026లో వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా టాప్-10లోకి చేరాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ 74 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ప్రదర్శనతో ఈ ఏడాది వన్డేల్లో అతడి పరుగుల సంఖ్య 626కు చేరింది. గిల్, కోహ్లీ మాత్రమే ఈ జాబితాలో చోటు దక్కించుకున్న భారత ఆటగాళ్లుగా నిలిచారు.68 పరుగులు చేస్తే గిల్ ఖాతాలో 1000 రన్స్మభ్‌మన్ గిల్ ఈ ఏడాది వన్డేల్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో 37 పరుగులు చేసిన అతడి మొత్తం స్కోరు 932కు చేరింది. 12 ఇన్నింగ్స్‌లో 103.55 సగటుతో పరుగులు సాధించాడు. అతడి స్ట్రైక్ రేట్ 115కు పైగా ఉంది. ఇప్పటివరకు మూడు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. ఇందులో ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. మరో 68 పరుగులు చేస్తే 2026లో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయిని అందుకుంటాడు.గిల్‌కు తర్వాత ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ రెండో స్థానంలో ఉన్నాడు. అతడు 13 ఇన్నింగ్స్‌లో 737 పరుగులు చేశాడు. గిల్ కంటే డకెట్ ఒక ఇన్నింగ్స్ ఎక్కువగా ఆడినా, పరుగుల్లో మాత్రం అందుకోవడం ఇతర బ్యాటర్లకు సవాలుగా మారింది.2026లో అత్యధిక వన్డే పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్లువిరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 626 పరుగులు చేసి ఈ జాబితాలో పదో స్థానంలో ఉన్నాడని అందించిన గణాంకాలు చెబుతున్నాయి. అతడి సగటు 69.55గా ఉంది. మరోవైపు జో రూట్ 680 పరుగులతో కోహ్లీ కంటే ముందున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో కోహ్లీ మరిన్ని పరుగులు సాధిస్తే తన స్థానాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది అత్యధిక పరుగులు చేసిన టాప్-10 బ్యాటర్ల జాబితా ఇలా ఉంది.

195 వెనుకబడి ఉన్నాడు. శ్రీలంక ఆటగాడు పవన్ రత్నాయకే 692 పరుగులతో మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ 680 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నాడు. గిల్ నిలకడగా పరుగులు సాధిస్తుండటంతో ఈ ఏడాది అగ్రస్థానాన్ని

రూ.18 వేల జీతంతో కెరీర్ ప్రారంభం..



ఒకప్పుడు నెలకు రూ.18,000 జీతంతో తన కెరీర్‌ను ప్రారంభించిన 26 ఏళ్ల అర్జున్ పర్మార్.. ఇప్పుడు సంవత్సరానికి సుమారు రూ.50 లక్షలు సంపాదిస్తున్నాడు. కేవలం మూడేళ్లలోనే అతని ఆర్థిక ఆస్తులు దాదాపు రూ.65 నుండి రూ.75 లక్షలకు పెరిగాయి. ఈ సమయంలో అతను తన ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, అత్యవసర నిధులు, కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడం కూడా నేర్చుకున్నాడు.అయితే అర్జున్ ప్రయాణం కేవలం మంచి ఉద్యోగం, పెరుగుతున్న జీతం కథ మాత్రమే కాదు. ఈ కాలంలో అతను ఉద్యోగం కోల్పోయే షాక్‌ను కూడా ఎదుర్కొన్నాడు. మే 2026లో కంపెనీ ఉద్యోగల తొలగింపు సమయంలో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే సుమారు రూ.6 లక్షల అత్యవసర పొదుపు ఆ కష్టకాలంలో అతనికి సహాయపడింది. ఆ తర్వాత, సెప్టెంబర్ 2026లో అతను సుమారు రూ.50 లక్షల వార్షిక జుజతో కొత్త ఉద్యోగంలో చేరాడు.
బాగా సంపాదించడంతో పాటు, డబ్బు ఆదా చేయడం, తెలివిగా పెట్టుబడి పెట్టడం కష్టకాలానికి సిద్ధంగా ఉండటం ప్రాముఖ్యతను అర్జున్ లైఫ్‌స్టైల్ వివరిస్తుంది. అతని ప్రయాణం, యువ ఉద్యోగ నిపుణులకు డబ్బుకు సంబంధించిన ఏడు ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది.1. మీ మొదటి జీతం మీ భవిష్యత్తును నిర్ణయించనివ్వకండి:
ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, అర్జున్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక చిన్న ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారాన్ని నడుపుతున్నారు. 2023లో తన చదువు పూర్తి చేసిన తర్వాత అతను టెక్ మహీంద్రాలో సాఫ్ట్‌వేర్ ట్రైనీ, డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అతని వార్షిక ప్యాకేజీ సుమారుగా రూ.2.2 లక్షలు కాగా, అతను నెలకు సుమారు రూ.18,000 జీతం సంపాదించాడు. తన కళాశాల స్నేహితులలో కొందరు అతని కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ, అతను తన మొదటి జీతం తన భవిష్యత్తును నిర్ణయించేలా అనుమతించలేదు. అతను ప్రతి నెలా తన తల్లిదండ్రులకు సుమారు 5,000 నుండి 7,000 రూపాయలు పంపేవాడు. అంతేకాకుండా, 2023 చివరిలో అతను ఒక ఇండెక్స్ ఫండ్‌లో 5,000 రూపాయలతో తన మొదటి మ్యూచువల్ ఫండ్ SIPని ప్రారంభించాడు.2. ఖర్చులను తగ్గించుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టండి:
అర్జున్‌కు అక్టోబర్ 2024లో మొదటి పెద్ద జీతం పెంపు లభించింది. టెక్ మహీంద్రాలో సుమారు 15 నెలలు పనిచేసిన తర్వాత, అతను యాక్సెంచర్‌లో చేరాడు. అక్కడ అతని వార్షిక జీతం సుమారు రూ.12 లక్షలకు (సుమారు $1.2 మిలియన్లు) పెరిగింది. అతని నెలసరి స్థూల జీతం సుమారు రూ.1 లక్షకు (సుమారు $100,000) చేరుకుంది.
ఈ సమయంలో అతను ఉజ్జయిన్ నుండి బెంగళూరుకు మారాడు. అక్కడ జీవన వ్యయాలు ఎక్కువగా ఉండేవి. అయినప్పటికీ, అతను మొదట్లో ఖరీదైన జీవనశైలికి దూరంగా ఉన్నాడు. అతను తన సహోద్యోగులతో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, తన నెలవారీ ఖర్చులను రూ.45,000 లోపు ఉంచుకున్నాడు.

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.
రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు
క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.
50 కోట్లకు పెరిగే అవకాశం
ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.
నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు
ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

: గ్లోబల్ మార్కెట్లలో భారీ పతనం.. కొవిడ్ తర్వాత నాస్‌డాక్‌కు అతిపెద్ద షాక్!



గ్లోబల్ మార్కెట్లను అమ్మకాల సునామీ ముంచెత్తింది. కొవిడ్ కాలం తర్వాత అమెరికా నాస్‌డాక్ సూచీ అత్యంత తీవ్రమైన పతనాన్ని నమోదు చేసింది. అమెరికా మార్కెట్లు కరెక్షన్ జోన్‌లోకి ప్రవేశించగా, ఆసియా మార్కెట్లలోనూ అమ్మకాల తీవ్రత కనిపించింది. దక్షిణ కొరియాకు చెందిన కోస్పీ సూచీ లోయర్ సర్క్యూట్‌ను తాకింది. మరోవైపు జపాన్, తైవాన్ స్టాక్ ఎక్స్ఛేంజీలు బేర్ మార్కెట్ పరిధిలోకి వెళ్లాయి. ముఖ్యంగా టెలికాం, సెమీకండక్టర్, చిప్ తయారీ రంగాల షేర్లలో భారీ అమ్మకాలు నమోదయ్యాయి.ఇక ప్రపంచవ్యాప్తంగా మాంద్యం భయాలు పెరుగుతుండటంతో ఇన్వెస్టర్లు రిస్క్‌తో కూడిన ఈక్విటీ పెట్టుబడుల నుంచి వెనక్కి తగ్గుతున్నారు. తమ పెట్టుబడులకు భద్రత కల్పించుకునే క్రమంలో యూఎస్ డెట్ సాధనాలు, జపనీస్ యెన్, స్విస్ ఫ్రాంక్ వంటి సురక్షిత పెట్టుబడి మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు కూడా వారాంతంలో తీవ్ర క్షీణతను సూచించాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి కొనసాగుతున్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లను కొనసాగించడం ఆసక్తికరంగా మారింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లుగా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్లలో నికర కొనుగోళ్లు జరుపుతున్నారు. 2021 ఫిబ్రవరి తర్వాత అత్యధిక స్థాయిలో క్యాష్ మార్కెట్‌లో కొనుగోళ్లు చేపట్టిన విదేశీ ఇన్వెస్టర్లుగా నిలిచారు. అయితే, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల వైఖరిలో మాత్రం మార్పు కనిపించింది. 2009 తర్వాత అతిపెద్ద స్థాయిలో విక్రయాలు నమోదు కావడం దేశీయ మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు నిఫ్టీ సాంకేతిక సూచిక అయిన రిలేటివ్ స్ట్రెంత్ ఇండెక్స్ 75 పాయింట్లకు చేరింది. ఇది గత రెండేళ్లలో నమోదైన అత్యధిక స్థాయి. మార్కెట్‌లో కొనుగోళ్ల జోరు అధికంగా ఉన్నట్లు ఈ స్థాయి సూచిస్తోంది. అయితే ఆర్ఎస్ఐ అధిక స్థాయికి చేరుకోవడంతో సమీప కాలంలో మార్కెట్‌లో కొంత విరామం లేదా స్వల్ప కరెక్షన్ వచ్చే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.
మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు, మార్కెట్ సాంకేతిక సూచికలు రానున్న సెషన్లలో కీలకంగా మారనున్నాయి.

భారత్, న్యూజిలాండ్ రెండో వన్డేపై వరుణుడి పంజా.. మ్యాచ్ రద్దు ?



భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా మారనున్నాడు. తొలి వన్డేలో వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో విజయం సాధించిన టీమిండియాకు ఇప్పుడు మరోసారి అదే సమస్య ఎదురయ్యేలా కనిపిస్తోంది. నవంబర్ 7న వెల్లింగ్టన్‌లోని హెచ్ఎస్ఆర్ఐ స్టేడియంలో రెండో వన్డే జరగనుంది. అయితే అక్కడి వాతావరణ పరిస్థితులు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మ్యాచ్ పూర్తిగా జరగకపోవచ్చని వాతావరణ అంచనాలు సూచిస్తున్నాయి.వంబర్ 7న వెల్లింగ్టన్‌లో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అదే సమయంలో వర్షం పడే సూచనలు ఉండటం టీమిండియాకు ఇబ్బందిగా మారింది. కొన్ని వాతావరణ అంచనాల ప్రకారం రోజంతా వర్షం కురిసే అవకాశం 60 నుంచి 75 శాతం వరకు ఉంది. శుక్రవారం కూడా వర్షం కారణంగా ఇరు జట్ల ప్రాక్టీస్ షెడ్యూళ్లు మారాయి. న్యూజిలాండ్ జట్టు ఇండోర్‌లో ప్రాక్టీస్ చేయగా, భారత జట్టు శిక్షణను రద్దు చేసుకుని హోటల్‌కే పరిమితమైంది.
గంటల వారీగా వర్షం అంచనాలు ఇవే
మధ్యాహ్నం 3 గంటలకు వర్షం పడే అవకాశం 55 శాతంగా ఉండగా, 4 గంటలకు ఇది 60 శాతానికి పెరగనుంది. సాయంత్రం 5 గంటలకు 20 శాతం, 6 గంటలకు 15 శాతం, 7 గంటలకు 20 శాతంగా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఈ సమయంలో మ్యాచ్ కొనసాగేందుకు కొంత అవకాశం కనిపిస్తోంది. అయితే రాత్రి 8 గంటలకు వర్షం ముప్పు మళ్లీ 43 శాతానికి చేరనుంది. రాత్రి 9 గంటలకు 47 శాతం, 10 గంటలకు 51 శాతం, 11 గంటలకు 40 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అంచనా. దీంతో మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది.కోహ్లీ ఇన్నింగ్స్‌తో భారత్ విజయం
ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వర్షం రావడంతో డీఎల్ఎస్ పద్ధతిలో లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా మార్చారు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులతో అద్భుతంగా ఆడాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 37 పరుగులు చేశాడు. దీంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.
మ్యాచ్ రద్దయితే సిరీస్ పరిస్థితి ఏంటి?
రెండో వన్డే పూర్తిగా వర్షం కారణంగా రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది. అప్పుడు భారత్ సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని కొనసాగిస్తుంది. అయితే వర్షం మధ్యలో తగ్గి మ్యాచ్ నిర్వహించేందుకు అవకాశం వస్తే ఓవర్లను కుదించి డీఎల్ఎస్ పద్ధతిలో ఫలితాన్ని నిర్ణయించే వీలుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ నవంబర్ 7న ఉదయం 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. టాస్ ఉదయం 7 గంటలకు జరగనుంది.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..

ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్



ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, గయా-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ఢిల్లీ, డెహ్రాడూన్-కాథ్‌గోడమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.
ఛార్జీలు ఎంత తగ్గుతాయంటే..?
ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75



ఆ పాట కోసం చాలా కష్టపడా

గుర్తింపు తెచ్చుకున్న నటి అంజలి, 2016లో విడుదలైన అల్లు అర్జున్ చిత్రం "సరైనోడు"లోని ఐటెం సాంగ్‌లో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. తనను ఆ క్యారెక్టర్‌లో చూసిన వారు "అంజలినేనా?" అని కళ్లు నలుముకుని చూశారని ఆమె తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఈ ఐటెం సాంగ్‌ను ఒప్పుకోవడానికి గల కారణాలను, షూటింగ్ అనుభవాలను, అల్లు అర్జున్‌తో కలిసి పనిచేసిన తీరును అంజలి ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.సాధారణంగా నటిగా ఒక ఇమేజ్ ఉన్నప్పుడు ఐటెం సాంగ్స్ చేయడానికి చాలా ఆలోచిస్తారు. అయితే అంజలి ఈ పాటను ఒప్పుకోవడానికి వెనుక పెద్దగా ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. "నాకు సడన్‌గా నచ్చింది చేయాలనిపించింది. పాట చాలా బాగా నచ్చింది. సరదాగా ఉంటుంది కదా, ఒకసారి ప్రయత్నిద్దాం అనిపించింది" అని ఆమె వెల్లడించారు. అదృష్టవశాత్తు ఆ పాట పెద్ద హిట్ అవ్వడంతో ఆమె నిర్ణయం సరైనదని రుజువైంది.ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి రోజు ఉదయం "డిక్టేటర్" టాకీ పోర్షన్ షూట్‌కు వెళ్లడం, తిరిగి వచ్చి రాత్రి "సరైనోడు" సాంగ్ షూట్ చేయడం ఇలాగే చేశామని ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో దర్శకుడు బోయపాటి శ్రీను తన అలసటను గమనించి, "చాలా టైర్డ్‌గా ఉన్నారు, వెళ్లి ఒక గంట విశ్రాంతి తీసుకోండి" అని చెప్పడం తనకు ఇప్పటికీ బాగా గుర్తుందని అంజలి పేర్కొన్నారు.

ఈ పాట కోసం అంజలి ఎంత కష్టపడ్డారో ఆమె మాటల్లోనే తెలిసింది. "ఆ సాంగ్‌కి నేను యాక్చువల్‌గా చాలా హార్డ్‌వర్క్ చేశాను. ఎందుకంటే, అప్పుడు నాకు ఆ సాంగ్, బాలకృష్ణ గారితో చేసిన డిక్టేటర్ ఇంటర్వెల్ బ్లాక్ కలిపి సైమల్టేనియస్‌గా జరుగుతూ ఉండేది" అని తెలిపారు. రాత్రిపూట "సరైనోడు" పాట షూటింగ్‌లో పాల్గొని, మరుసటి



అంతర్జాతీయ వేదికపై విజయ్ సేతుపతి

తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ సేతుపతి మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకోబోతున్నారు. కేవలం దక్షిణాది సినిమాలకే పరిమితం కాకుండా, తన నటనతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న ఈ నటుడు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినీ ప్రతిభకు ప్రతినిధిగా నిలవబోతున్నారు. 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేదికలో అవార్డు ప్రెజెంటర్‌గా వ్యవహరించే అవకాశం దక్కించుకున్నారు. ఈ వార్తతో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. నవంబర్ 23, 2026న న్యూయార్క్‌లో 54వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేడుక జరగనుంది. ఈ వేడుకలో అవార్డులు అందించే ప్రెజెంటర్లలో విజయ్ సేతుపతి కూడా ఒకరిగా ఉండనున్నారు. అంతే కాదు ఈ ఘనత సాధించిన తొలి భారతీయ నటుడిగా విజయ్ సేతుపతి చరిత్ర సృష్టించబోతున్నారు.గతంలో ప్రియాంక చోప్రా 2016లో జరిగిన 68వ ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేడుకలో హాలీవుడ్ నటుడు టామ్ హిడిల్‌స్టన్‌తో కలిసి అవార్డును అందించారు. అయితే ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకలో ప్రెజెంటర్‌గా వ్యవహరించడం విజయ్‌కు ప్రత్యేకమైన గుర్తింపుగా నిలవనుంది. ఈ అంతర్జాతీయ వేదికపై భారతీయ ప్రతిభకు మరిన్ని అవకాశాలు కల్పించడంలో నిర్మాత, ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ బోర్డు సభ్యురాలు కవితా గుప్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో హాస్యనటుడు వీర్ దాస్‌ను ఇంటర్నేషనల్ ఎమ్మీ వేడుకకు హోస్ట్‌గా తీసుకురావడంలోనూ ఆమె పాత్ర ఉంది.ఇక విజయ్ సేతుపతి సినిమాల విషయానికొస్తే ఇటీవల బత్తా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. 1986 నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో ఆయన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించారు. అలాగే విజయ్ సేతుపతి చేతిలో పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా దర్శకుడు

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఈ అమ్మడే



తెలుగు చిత్రసీమలో హీరోయిన్స్ మాత్రమే కాకుండా, బలమైన సహాయక పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసే నటీమణులు కొందరే ఉంటారు. కొన్నిసార్లు వీరు తమ అద్భుతమైన నటన, ఆకట్టుకునే గ్లామర్‌తో కొన్నిసార్లు మెయిన్ హీరోయిన్ కంటే ఎక్కువగా గుర్తుండిపోతారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న నటి ఒక్కరు. ఆ ముద్దుగుమ్మను గుర్తుపట్టారా.? చాలా సినిమాల్లో తన క్యూట్ నటనతో ప్రేక్షకులను కవ్వించినా అదితి మ్యాకల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వచ్చిన ట్రెండ్ సెట్టర్ మూవీ 'అర్జున్ రెడ్డి'. ఈ సినిమా విజయ్ దేవరకొండకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టడమే కాకుండా, అందులో నటించిన ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపునిచ్చింది. ఈ చిత్రంలో విజయ్ ఫ్రెండ్ పాత్రలో నటించి, తన నటనతో ప్రేక్షకులకు దగ్గరైంది అదితి మ్యాకల్. అదితికి చిన్నతనం నుంచే కళలపై ఎంతో మక్కువ. చిన్న వయసులోనే కూచిపూడి నృత్యంలో శిక్షణ పొంది పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది. ఆ తర్వాత ఫ్యాషన్ డిజైనింగ్ పూర్తి చేసి, పలు మోడలింగ్ షోలలో సందడి చేసింది. నటనపై ఉన్న మక్కువతో మొదట యూట్యూబ్ వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ప్రయాణం ప్రారంభించింది.'పాప పి సుశీల', 'ముద్దపప్పు ఆవకాయ్', 'పాష్ పోరీస్' వంటి ప్రసిద్ధ వెబ్ సిరీస్‌లలో నటించి మంచి పేరు తెచ్చుకుంది. వెబ్ సిరీస్‌ల నుంచి వెండితెరకు ప్రమోట్ అయిన అదితి, 'అర్జున్ రెడ్డి'తో పాటు 'అమీ తుమీ', 'రాధ', 'మిఠాయ్', 'దెబ్బకు ఠా.. దొంగల ముఠా', 'నేనులేని నా ప్రేమకథ' వంటి చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కనిపించినప్పటికీ, క్యారెక్టర్ ఆర్టిస్టుగానే ఆమెకు మంచి గుర్తింపు లభించింది. సినిమాల్లో ఎక్కువగా నటనతో ఆకట్టుకున్న ఈ వయ్యారి, సోషల్ మీడియాలో మాత్రం తన స్టైలిష్ అండ్ గ్లామరస్ పిక్స్‌తో నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్ గా ఓ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న అదితి మ్యాకల్ తన అందంతో అందరి దృష్టిని ఆకర్షించింది.సింపుల్ లుక్ లోనే కనిపించినప్పటికీ ఈ అమ్మడి అందానికి అందరూ ఫిదా అయ్యారు. చీరకట్టులో ఎంతో అందంగా ఉన్న ఈ సుందరి ఫోటోలు,



రామాయణంలో మరో సర్‌ప్రైజ్..! కీలక పాత్రలో కనిపించిన టాలీవుడ్ విలన్.. ఎవరో గుర్తుపట్టారా.?

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ప్రస్తుతం ఎక్కడ చూసినా రామాయణ సినిమా గురించే చర్చ జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో, అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ పౌరాణిక చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా సినిమాలోని స్టార్ కాస్టింగ్, పాత్రల చిత్రీకరణ, విజువల్ ఎఫెక్ట్స్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా చివర్లో ఇచ్చిన ఓ సర్‌ప్రైజ్ తెలుగు ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న రామాయణ సినిమాపై మొదటి నుంచే భారీ హైప్ క్రియేట్ అయింది. భారీ బడ్జెట్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, ప్రమోషనల్ కంటెంట్ ఆయన పాత్రపై అంచనాలను పెంచాయి.సీతమ్మ పాత్రలో సాయిపల్లవి కనిపిస్తుండగా, రావణాసురుడిగా కన్నడ స్టార్ హీరో యశ్ నటిస్తున్నారు. వీరిద్దరి పాత్రలపై కూడా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రను పోషిస్తున్నారు. అయితే సినిమా ప్రమోషన్లలో ఆయన లుక్‌ను పూర్తిగా రివీల్ చేయకపోవడంతో హనుమంతుడిగా సన్నీ ఎలా కనిపించబోతున్నారనే ఆసక్తి మరింత పెరిగింది. మొదటి భాగం చివర్లో హనుమంతుడి పాత్రను పరిచయం చేస్తూ హనుమాన్ చాలీసాను వినిపించడం ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తోంది. రెండో భాగంపై ఆసక్తి పెంచేలా ఈ సన్నివేశాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. హనుమంతుడిగా సన్నీ డియోల్ ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఆయన పూర్తి రూపాన్ని చూపించకపోవడం అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. రెండో భాగంలో ఆయన పాత్రకు మరింత ప్రాధాన్యం ఉండనుందని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇక సినిమా ఎండ్ టైటిల్స్‌లో రావణాసురుడి కుమారుడు ఇంద్రజిత్ అలియాస్ మేఘనాథుడి పాత్రను పరిచయం చేయడం మరో ఆసక్తికరమైన అంశం. ఈ పాత్రలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కనిపించడం తెలుగు ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాతో రాఘవ్



సమ్మర్ హాలీడేస్ సినిమా రివ్యూ..

రావూరి వెంకటేష్ అలియాస్ =ఎ (అరుణ్ దేవ్) ఎప్పుడూ చదువుల్లోనే ఉండాలని.. ఆ విషయంలో రాజీ పడకూడదని అతని తండ్రి (హర్షవర్ధన్) కఠినంగా ప్రవర్తిస్తుంటాడు. కానీ, ఆర్వీకి మాత్రం కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా బయటి ప్రపంచాన్ని చూడాలనే కోరిక ఉంటుంది. తండ్రికి ఇది ఇష్టం ఉండదు. ఈ నేపథ్యంలో 2001 వేసవి సెలవుల్లో ఆర్వీ వాళ్ల అమ్మ జానకి (వాసుకి) అతడిని తోటవారిపాలెంలోని వాళ్ల అమ్మమ్మ గారింటికి తీసుకువెళుతుంది. అక్కడ =ఎకి చదువులంటే పెద్దగా ఆసక్తి లేని, డబ్బు సంపాదించి లైఫ్‌ని ఎంజాయ్ చేయాలనుకునే ఖఎ అలియాస్ కాశీ వెంకటేశ్వర్లు (రోహన్ రాయ్) పరిచయం అవుతాడు. ఇద్దరి ఆలోచనలు వేరైనా, వారిద్దరూ త్వరగానే మంచి మిత్రులుగా మారిపోతారు. ఆ తర్వాత వాళ్ళ జీవితాల్లో చోటుచేసుకున్న పరిణామాలే ఈ సినిమా కథ.

కథనం:సినిమా మొదలవ్వడమే ప్రేక్షకులను ఒక అందమైన గతం వైపు తీసుకువెళుతుంది. పట్నంలో చదువుల ఒత్తిడి, కఠినమైన తండ్రి భయం మధ్య నలిగిపోయే ఒక పిల్లాడు.. వేసవి సెలవులొస్తే చాలు అమ్మమ్మ ఊరికి ఎప్పుడు వెళ్దామా అని ఎదురుచూసే అనాటి రోజులను డైరెక్టర్ కళ్లకు కట్టినట్లు చూపించాడు. ఫస్టాఫ్ మొత్తం దాదాపుగా 90వ దశకం నాటి జ్ఞాపకాల చుట్టూనే చాలా ఆహ్లాదంగా సాగుతుంది. మామిడి తోటల్లో స్నేహితులతో కలిసి అల్లరి చేయడం, ఊరి చెరువుల్లో ఈతకు వెళ్లడం, మండుటెండలో గల్లీ క్రికెట్ ఆడటం లాంటి సీన్స్ చూస్తున్నప్పుడు ప్రతి ఒక్కరికీ తమ బాల్యం గుర్తుకురాక మానదు. దర్శకుడు ఈ వాతావరణాన్ని ఎక్కడా బలవంతంగా ఇరికించినట్లు కాకుండా కథలో బాగంగా చాలా నేచురల్‌గా తీర్చిదిద్దాడు. చదువులంటే ఇష్టం లేని ఒక పల్లెటూరి కుర్రాడు, ప్రపంచం ఏంటో చూడాలనుకునే ఒక పట్నం కుర్రాడు.. ఈ ఇద్దరు భిన్న మనస్తత్వాలు ఉన్న పిల్లల మధ్య స్నేహం చిగురించే తీరు, వాళ్ళు పంచుకునే భావోద్వేగాలు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతాయి. అయితే, అసలు సమస్య అంతా సెకండాఫ్‌లోనే మొదలవుతుంది. ఇంటర్వెల్ తర్వాత కథనం నెమ్మదిగా రొటీన్ ట్రాక్‌లోకి వెళ్లిపోతుంది. తర్వాతి సీన్ ఏంటనేది ఆడియన్స్ చాలా సులభంగా ఊహించేలా స్క్రీన్ ప్లే సాగుతుంది.

కథలో ఎలాంటి మలుపులు కానీ, కొత్తదనం కానీ లేకపోవడంతో కొన్ని చోట్ల బోర్ కొట్టే అవకాశం ఉంది. అయినప్పటికీ, మెయిన్ క్యారెక్టర్స్ మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్, వారు ఎదుర్కొనే చిన్నపాటి సంఘర్షణలు ఆ లోపాన్ని కొంతవరకు కవర్ చేసి సినిమాపై ఆసక్తి తగ్గకుండా చూసుకున్నాయి. అదే సమయంలో, దర్శకుడు తీసుకున్న కొన్ని సినిమాటిక్ లిబర్టీస్ ఏమాత్రం కన్విన్సింగ్ గా అనిపించవు. ముఖ్యంగా సినిమా ఫస్ట్ సీన్ నుంచి కొడుకును ఒక మిషన్ లాగా చదివించాలని చూసే కఠినమైన తండ్రి

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాధ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.